# అభివృద్ధిని చూడండి.. మరోసారి ఆశీర్వదించండి





సత్తుపల్లి రూరల్: కాకర్లపల్లిలో ప్రజలకుఅభివాదం చేస్తున్న సండ్ర, సత్తుపల్లి: కుంచపర్తిలో మాట్లాడుతున్న మానవతారాయ్, తల్లాడ: మా డాడికే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సండ్ర కుమారులు

సత్తుపల్లి రూరల్, నవంబర్ 15: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోమారు ఆశీర్వదించాలని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని కాకర్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మేళతాళాలు, పూలమాలలతో ఆయనకు స్వాగతం పలికారు. సండ్ర మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్నిరంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశానన్నారు. మట్టి రోడ్డు అనేది లేకుండా బీటీ, సీసీ రోడ్లను గ్రామాల్లో వేశానన్నారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కాకర్లపల్లి గ్రామానికి రూ.3కోట్లకు పైగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పకటించిన దళితబంధును తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే అమలుచేస్తామన్నారు. మూడుసార్లు సత్తుపల్లి ఎమ్మెల్యేగా గెలిపించారని, నాల్గోవసారి కూడా తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల రమాదేవి, ఉపసర్పంచ్ ఏగోటి పెద్దిరాజు, నాయకుడు దేవరపల్లి సత్యనారాయణలతో పాటు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

### సండ్ర సతీమణి, కుమారుల ప్రచారం

సత్తుపల్లి, నవంబర్ 15: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపుకోసం ఆయన సతీమణి మహాలక్ష్మి, కుమారులు భార్గవ్, తేజలు గడపగడపకూ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎప్పుడూ అందులో ఉండే సండ్రను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. తొమ్మిదిన్నరేళ్లలో సండ్ర చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను ఓటర్లకు వివరిస్తున్నారు. సండ్ర కుమారులు భార్గవ్, తేజలు ఇప్పటికే నియోజకవర్గంలోని వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడలో గడపగడపకూ తిరుగుతూ తన తండ్రి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.




పెనుబల్లి: రామచంద్రరావుబంజరలో.., తల్లాడ: అయ్యప్ప మాలధారులతో సండ్ర కుమారులు

### కాంగ్రెస్ అంటే అమ్మకం.. కేసీఆర్ అంటే నమ్మకం.. మానవతారాయ్

సత్తుపల్లి/వేంసూరు, నవంబర్ 15: కాంగ్రెస్ అంటే అమ్మకం...కేసీఆర్ అంటే నమ్మకమని కాంగ్రెస్ గ్యారెంటీలు బూటకమని బీఆర్ఎస్ మ్యానిఫెస్టో శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ నాయకుడు కోటూరి మానవతారాయ్ అన్నారు. బుధవారం వేంసూరు మండలంలోని కుంచపర్తిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రసంగించారు. ఉద్యమకాలం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు తెలుసునని, విద్యార్థి రాజకీయాల నుంచి వచ్చిన సండ్రకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకుని టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం నాలుగుసార్లు కాంగ్రెస్ వంచనకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందే టికెట్లు అమ్ముకుంటున్న కాంగ్రెస్ నాయకులు రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని దుయ్యబట్టారు. సౌమ్యుడు, పేదప్రజల మనిషి, బాధల్లో పాలుపంచుకునే వ్యక్తి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో పాటు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నూతనకల్, రంగంబంజర గ్రామంలో..

తల్లాడ, నవంబర్15: మండలంలోని నూతనకల్, రంగంబంజర గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీకాలనీల్లో బుధవారం సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య తనయులు సండ్ర భార్గవ్, తేజ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి గడపగడపకు తిరుగుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సండ్రకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి రూ. వెయ్యి కోట్ల నిధులు తెచ్చి సత్తుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచారన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలోని రామాలయంలో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, రంగంబంజర సర్పంచ్ ఎస్.కే.బాబు, ఎంపీటీసీ మోహన్, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, వైరా ఏఎంసీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, లక్ష్మీపురం స ర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, ఉపసర్పంచ్ శీలం ముత్తారెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు దూపాటి నరేష్‌రాజు, మండల యూత్ అధ్యక్షుడు శీలం శ్రీనివాసరెడ్డి, యూత్ ప్రధాన కర్యాదర్శి కాంపాటి శశికుఆర్, యూత్ ప్రచార కార్యదర్శి పమ్మి కృష్ణారావు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, ఉపసర్పంచ్ షేక్ సీతారాములు, నాయకులు గొల్లమందల శ్రీనివాసరావు, తూము సాయి, బలవంతపు రవీందర్, పవన్‌దేవాన్ష్, మేడి అనిల్, పమ్మి నర్సింహారావు, పమ్మి రాజా, సురేశ్, అంజయ్య, మల్లికార్జున్, ముకర రవి పాల్గొన్నారు.

### రామచంద్రరావుబంజరలో..

పెనుబల్లి, నవంబర్15: మండలంలోని రామచంద్రరావుబంజరలో బీఆర్ఎస్ నాయకులు ఇం టింటి ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. సండ్ర హ యాంలోనే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెం దిందని, రానున్న రోజుల్లో సండ్రతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### కల్లూరులో..

కల్లూరు, నవంబర్ 15: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం బుధవారం పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఓటర్లకు పంచుతూ చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### సండ్రకు సంఘీభావం

సత్తుపల్లి రూరల్, నవంబర్ 15: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు అత్యధిక మెజార్టీ అందిస్తామని మండలంలోని తుంబూరు గ్రామస్తులు తెలిపారు. బుధవారం తుంబూరులో సీనియర్ నాయకుడు కూసంపూడి మాధవరావు ఇంటికి వెళ్లిన సండ్రను కలిసి సంఘీభావం తెలిపి మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ కృష్ణమూర్తి, మాదిరాజు బంగార్రావుశర్మ, కూసంపూడి రామారావు, మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల అప్పారావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.






సత్తుపల్లి: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న సండ్ర సతీమణి మహాలక్ష్మి, కుమారులు భార్గవ్, తేజ, సత్తుపల్లి రూరల్: సండ్రకు సంఘీభావం తెలుపుతున్న తుంబూరు గ్రామస్తులు, కల్లూరులో ..

## ఇల్లెందు ఎన్నికల బరిలో 20మంది అభ్యర్థులు

ఇల్లెందు, నవంబర్ 15: ఈ నెల 30న జరగనున్న ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో 20 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఆర్వో కాశయ్య తెలిపారు. మొత్తం 34 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఈ నెల 13న జరిగిన పరిశీలనలో నాలుగు నామినేషన్లను అధికారులు తిరస్కరించగా 30 మంది అభ్యర్థులు మిగిలారు. బుధవారం 10 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాగా 20 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

### వైద్యులను కోరిన ఎంపీ నామా

ఖమ్మం, నవంబర్ 15: బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి జడ్పీటీసీ భారత లావణ్య భర్త రాంబాబు, కొత్తగూడెం కౌన్సిలర్ ధర్మరాజును పరామర్శించి, ధైర్యం చెప్పారు. డాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు. కుటుంబ సభ్యులతో నామ మాట్లాడారు. ఎంపీ వెంట నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## దళితుల మధ్య చిచ్చు పెడుతున్న ప్రధాని మోదీ



ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న మాల మహానాడు నాయకులు

ఖమ్మం సిటీ, నవంబర్ 15: రాజకీయ స్వలాభం కోసం ప్రధాని నరేంద్రమోదీ దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆరోపించారు. బుధవారం ఖమ్మంలో నిర్వహిచిన టీఎస్జీవోస్ జిల్లా మాలమహానాడు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. పార్లమెంటులో దళితులకు వాటాలు పంచడం కాదని, కోటా పెంచాలన్నారు. ఎస్సీల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలోనే ఈ విధానాన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. దేశంలో దళితుల జ నాభా పెరిగిందని, ఇప్పటికైనా రిజర్వేషన్ల కోటాను పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పల్లా రాజశేఖర్ అధ్యక్షత వహించగా మాల మహానాడు రాష్ట్ర, జిల్లా నాయకులు దామాల సర్వయ్య, మన్నె శ్రీధర్, రమేశ్, కరణం బాలకృష్ణ, కాళంగి దేవదానం, దామల సత్యం, తొగరు భాస్కర్, తొగరు రమేశ్, పెరంపల్లి నాగార్జున, కుమ్మరి గోపిచరణ్, కే భిక్షం, ప్రభాకర్, వరద నర్సింహారావు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గ మ్యానిఫెస్టో విడుదల చేసిన సండ్ర

సత్తుపల్లి టౌన్, నవంబర్ 15: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య బుధవారం రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డితో కలిసి నియోజకవర్గ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. నియోజకవర్గంలోని సత్తుపల్లి పట్టణం, మండలం, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాలకు బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మ్యానిఫెస్టోను రూపొందించి కరపత్రాల ద్వారా మండలాల్లో ప్రచారం ద్వారా పంపిణీ చేసేలా పథకం రూపొందించారు. ఓ పక్క తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిఫెస్టో ముద్రించి ఇంటింటి ప్రచారంలో పంపిణీ చేశారు. సండ్ర వెంకటవీరయ్య నాలుగంచెల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మూడు దఫాలుగా నియోజకవర్గం మొత్తం చుట్టారు. నాల్గోవ విడత ప్రచారంలో భాగంగా మండలాల వారీగా రూపొందించిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.



మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

## 10కేజీల గంజాయి స్వాధీనం

మామిళ్లగూడెం, నవంబర్ 15: ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంర్-2లో నిర్వహించిన తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి ఎక్సైజ్ అధికారులు గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ టూ టౌన్ సీఐ ఆర్ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా ఎక్సైజ్ అధికారి నాగేంద్ర రెడ్డి ఆదేశాలతో ఉదయం 10 గంటల సమయంలో రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం-2 బయట తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుడ్డూ అనే వ్యక్తి వద్ద సుమారు10 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇతను విశాఖపట్నం చుట్టుపక్కల గుర్తు తెలియని వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.2.50 లక్షలు ఉంటుందని, నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. తనిఖీల్లో ఎస్సై ఎం సరిత, సిబ్బంది మౌలంకార్, నర్సింహా, వీరభద్రం, గురుప్రసాద్, సురేందర్, రాధ, భద్రమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.